




డాక్టర్ కన్నన్‌కు పురస్కారం

ప్రజాశక్తి-నెల్లూరు: నారాయణ డెంటల్ కళాశాల అండ్ వైద్యశాలలోని ఓరల్ మెడిసిన్ అండ్ రేడియాలజీ విభాగం హెచ్ఓడిగా పనిచేస్తున్న డాక్టర్ ఎస్ కన్నన్ ఉత్తమ సేవలందిస్తున్నందుకు డాక్టర్ ఎస్.ఎల్ బాలిమెమోరియల్ అవార్డు అందుకున్నారు. శనివారం న్యూఢిల్లీలోని గురు గోవింద్ సింగ్ ఇంద్రప్రస్థా యూనివర్సిటీ నిర్వహించిన ఇంటర్నేషనల్ కాలేజ్ ఆఫ్ డెంటిస్ట్స్ సెక్షన్ యొక్క కాన్వకేషన్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో అవార్డును స్వీకరించినట్లుఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అపూర్వ చంద్ర సెక్రెటరీ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ యూనివర్సిటీ వి.సి డాక్టర్ మహేష్ వర్మ హాజరైనట్లు తెలిపారు. తన సేవలను గుర్తించి పురస్కారానికి ఎంపిక చేయడం సంతోషంగా ఉందన్నారు.



టిడిపికి అసమ్మతి సెగలు..!

ఉమ్మడి జిల్లాలో ఆరుగురు అభ్యర్థులు ఖరారు - సీనియర్ నేతలు వెయిటింగ్

తెలుగుదేశం, జనసేన పార్టీలు ఉమ్మడి అభ్యర్థులను ప్రకటించాయి. శనివారం టిడిపి, జనసేన నేతలు చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్ విజయవాడలో అభ్యర్థులను ప్రకటించిన వెంటనే టిడిపి నేతల్లో అసమ్మతి సెగలు రగులు తున్నాయి. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని పది స్థానాల్లో ఆరుచోట్ల అభ్యర్థులను ఖరారు చేశారు. నెల్లూరు జిల్లాలో నలుగురు అభ్యర్థులను ప్రకటించారు. సూళ్లూరుపేటలో అనూహ్యంగా నెలవల సుబ్రమణ్యం కుమార్తె రంగంలోకి వచ్చింది. ఉదయగిరి కాకర్ల సురేష్ పేర్లు రావడంతో అక్కడ టిడిపి సీనియర్ నేతలు అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. ఒకటి రెండు రోజుల్లో అంతా సర్దుకుంటుందని టిడిపి నేతలంటున్నారు. సీనియర్ నేతల టికెట్ విషయం ఉత్కంఠగానే ఉంది.



పి. నారాయణ (నెల్లూరుసిటీ)



కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి (నెల్లూరు రూరల్)



కాకర్ల సురేష్ (ఉదయగిరి)



కావ్య కృష్ణారెడ్డి (కావలి)



పాశం సునీల్‌కుమార్ (గూడూరు)



నెలవల విజయశ్రీ (సూళ్లూరుపేట)

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

తెలుగుదేశం పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఆరు స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించింది. జిల్లాలో నలుగురికి అవకాశం కల్పించారు. నెల్లూరు నగరం పి. నారాయణ, నెల్లూరు రూరల్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కావలి కావ్య కృష్ణారెడ్డి, ఉదయగిరి కాకర్ల సురేష్ పేర్లు ప్రకటించారు. ఉమ్మడినెల్లూరు జిల్లాలోని గూడూరుకు మాజీ ఎంఎల్ఎ పాశం సునీల్‌కుమార్, సూళ్లూరుపేటకు తిరుపతి మాజీ ఎంపి నెలవల సుబ్రమణ్యం కుమార్తె నెలవల విజయశ్రీ పేరును ఖరారు చేశారు. అందరూ ఊహించిన విధంగా నారాయణ, శ్రీధర్‌రెడ్డి, కావ్య కృష్ణారెడ్డి పేర్లు వచ్చాయి. ఉదయగిరి నుంచి మాజీ ఎంఎల్ఎ బొల్లినేని రామారావు చివరి వరకు పోరాటం చేశారు. తాను పోటీచేస్తానని అవకాశం కల్పించాలని కోరినా అధినేత కాకర్ల సురేష్‌వైపు మొగ్గు చూపారు. నారా లోకేష్ యువజన పాదయాత్ర ఇవ్వాలనే నిర్ణయం మేరకు ఎన్ఆర్ఐ కోటా కింద సురేష్‌కు అవకాశం కల్పించారు. ఆయన స్వస్థలం వింజమూరు మండలం అయినప్పటికీ ప్రాథమిక విద్యాభ్యాసం చిట్టమూరు మండలం, గునుపాడు ఉన్నత పాఠశాలల్లోనూ, బుచ్చిరెడ్డిపాళెం, తరువాత హైదరాబాద్‌లో కొనసాగింది. 1992 సమయంలో పత్రికా రంగంలోనూ పనిచేశారు. తరువాత అమెరికా వెళ్లి స్థిరపడ్డారు. కేవలం ఎన్నికల కోసం ఇక్కడకు వచ్చారు. రానున్న ఎన్నికల్లో భారీగా ధన భలం పనిచేస్తుండడంతో టిడిపి కూడా ఆ దిశగా అడుగులేస్తుంది. బొల్లినేని కన్నా కాకర్ల ఎక్కువ ఖర్చుపెడుతారనే ఆ వైపు టిడిపి మొగ్గు చూపిందని సమాచారం. బొల్లినేని రామారావు, ఆయన అనుచరులు అదినేత నిర్ణయం పట్ల గుర్రుగా ఉన్నారు. పార్టీనేతలు సర్దుబాటు చేసే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. సూళ్లూరుపేట టికెట్ విషయంలో ఎవరూ ఊహించని ట్విస్ట్ ఇచ్చారు. మాజీ ఎంపి పనబాక లక్ష్మీ, ఆమె భర్త పనబాక కృష్ణయ్య, ఇక్కడ నుంచి టికెట్ ఆశించారు. మాజీ ఎంపి నెలవల సుబ్రమణ్యం కుమార్తె విజయశ్రీకి అవకాశం ఇచ్చారు. వేనాటి రామచంద్రారెడ్డి కుటుంబ సభ్యులు ఆమెను తీవ్రంగా వ్యతిరేకించినట్లు తెలిసింది. ప్రముఖ పారిశ్రామికవేత్త గంగా ప్రసాద్, చంద్రబాబునాయుడు పై ఒత్తిడి తీసుకురావడంతోపాటు ఆర్థికపరమైన వ్యవహారాలు చూసుకుంటామని చెప్పడంతో ఆమెకు టికెట్ వరించింది. నెల్లూరు నారాయణ ఆస్పత్రిలో ఆమె డాక్టర్‌గా పనిచేస్తున్నట్లు తెలిసింది.

సీనియర్ నేతలు వెయిటింగ్..!

ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఆరుగురు అభ్యర్థులను టిడిపి ప్రకటించింది. ప్రధానమైన ఆత్మకూరు, సర్వేపల్లి, వెంకటగిరి, కోవూరు స్థానాల్లో ఉత్కంఠ కొనసాగుతోంది. కొత్తగా నెల్లూరు జిల్లాలోకి వచ్చిన కందుకూరులోనూ ఉత్కంఠ. వెంకటగిరి ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి తనకు వెంకటగిరి స్థానం కేటాయించాలని కోరుతున్నారు. ఆత్మకూరు నుంచి పోటీ చేయాలని చంద్రబాబు ఇప్పటికే చెప్పినా ఆయన పట్టు వీడడం లేదు. వెంకటగిరి స్థానం తనకే ఇవ్వాలని మాజీ ఎంఎల్ఎ కురుగొండ రామకృష్ణ కోరుతున్నట్లు తెలుస్తోంది. సర్వేపల్లి నుంచి పోటీచేయడానికి సీనియర్‌నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రచారం చేస్తున్నారు. ఇటీవల ఇక్కడ నుంచి రామనారాయణరెడ్డి పోటీచేస్తే ఎలా ఉంటుందని విషయంపైనా సర్వే చేశారు. వైసిపి నుంచి ఓ ముఖ్యనేత పార్టీలోకి వస్తే సర్వేపల్లి పంపాలని ఆపార్టీ భావించాను, ఆయన కోవూరు డిమాండ్ చేసినట్లు తెలిసింది. ప్రస్తుతం టిడిపిలో చేరుతోన్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తన సతీమణికి కోవూరు టికెట్ ఇవ్వాలని కోరుతున్నట్లు ప్రచారం సాగుతోంది. ఈ విషయం తేలకపోవడంతో దీనిని పక్కన పెట్టారని సమాచారం. నాలుగు స్థానాలు ఒకదానికొకటి లింకులు ఉండడంతో టిడిపి అధిష్ఠానం అచీతూచీ అడుగులేస్తుంది. బిజెపితోనూ పొత్తు ఉండడంతో ఒక్క స్థానం ఆపార్టీ అడిగితే ఆత్మకూరు లేదా కోవూరు ఇవ్వాల్సి వస్తుందని తెలుస్తోంది. ఈ పరిణామాలతో సీనియర్ నేతలు కొంత కాలం వెయిటింగ్ చేయాల్సి వస్తుంది... ఏం జరుగుతుందో చూడాలి..

నేడు గ్రూప్ -2 పరీక్ష


80 సెంటర్లలో నిర్వహణ - పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ : ఎస్‌పి



ప్రజాశక్తి-నెల్లూరు: జిల్లాలో నేడు జరిగే గ్రూప్-2 పరీక్షల నిర్వహణకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామని ఎస్‌పి డాక్టర్ కె.తిరుమలేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడారు. ఎపిపిఎస్‌సి ఆధ్వర్యంలో నేడు జరిగే గ్రూప్ 2, స్క్రీనింగ్ టెస్ట్ (ఆబ్జెక్టివ్ టైప్) రాత పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరిపేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు. జిల్లాలో మొత్తం 80 సెంటర్లలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రాల సమీపంలోని ఇంటర్నెట్, జిరాక్స్ సెంటర్లను మూసివేసే విధంగా ముందస్తు చర్యలు తీసుకున్నామన్నారు. నేటి ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు పరీక్ష జరుగుతుందన్నారు. ఈ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 9.30 గంటల నుండి వ్రాత పరీక్ష రాసే సెంటర్ లలో అనుమతిస్తారన్నారు. ఉదయం 10.15 గంటలకి ఒక నిమిషం దాటినా అభ్యర్థులను వ్రాత పరీక్షకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతించరన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు అనుమతి లేదని, ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరం లను లోపలికి తీసుకెళ్ల రాదన్నారు. గ్రూప్-2 వ్రాత పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్ లో సూచించిన నియమ నిబంధనలు తప్ప నిసరిగా పాటించాలన్నారు. పరీక్షా కేంద్రంలో విధులకు హాజరైయ్యే ఇన్విజిలేటర్ లు గానీ, అభ్యర్థులు గానీ సెల్‌ఫోన్‌లు, క్యాలిక్యులేటర్లు, బ్లూటూత్, స్మార్ట్ వాచీలు మొదలైన ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లు పరీక్షా కేంద్రాలలోకి ఎట్టి పరిస్థితుల్లో అనుమ తించబడవన్నారు. పరీక్ష పూర్తయ్యేంత వరకు పరీక్షా కేంద్రం నుండి అభ్యర్థులు బయటకు వెళ్ళుటకు అనుమతించరు. ఇది గమనించి అందుకు తగ్గ ఏర్పాట్లు చేసుకొని ముందుగా రావాలన్నారు. ప్రతి సెంటర్ నందు ఒక ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి పర్యవేక్షణలో పోలీసు సిబ్బందితో బందోబస్తు, అదనంగా రక్షక్ మొబైల్స్, బ్లూ కోల్ట్స్ సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాటు చేశామన్నారు.ట్రాఫిక్ కు ఎటువంటి అంతరా యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేశామన్నారు.

26న బ్రిడ్జి ప్రారంభం

ప్రజాశక్తి-ఉలవపాడు : ఈ నెల 26వ తేదీ సోమవారం ఉలవపాడు మండల పరిధిలోని సుబ్బరాయుడు సత్రం అండర్ ప్రాస్ ప్రారంభోత్సవం కార్యక్రమం నిర్వహించనున్నట్లు రైల్వే శాఖ అధికారులు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమృతభారత్ స్టేషన్ పథకంలో భాగంగా 554 రైల్వే స్టేషన్లు పునర్నిర్మాణం 1500 రోడ్ ఓవర్ బ్రిడ్జిల అండర్‌పాస్‌ల ప్రారంభోత్సవం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వర్చువల్‌గా ప్రారంభించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీఅశ్విని వైష్ణవ కేంద్ర రైల్వే కమ్యూనికేషన్ ఎలక్ట్రానిక్ , ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ మంత్రి, రావు సాహెబ్ పటేల్ రైల్వే గనుల శాఖ సహాయ మంత్రి భారత ప్రభుత్వం, దర్శన జర్దోష్ రైల్వే వస్త్ర శాఖ మంత్రి, ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి తూమాటి మాధవరావు పాల్గొననున్నారు.



ప్రారంభానికి సిద్ధంగా ఉన్న బ్రిడ్జి

డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని కోటారెడ్డి భవన్‌లో దళిత హక్కుల పోరాట సమితి డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు ఆధ్వర్యంలో దళిత హక్కుల పోరాట సమితి 2024 క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది.ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయిలో ఏఐటిఆర్‌ఎం సంఘం 2021 నుండి పనిచేయటం ప్రారంభించిందని దీనికి ముందుగానే రాష్ట్రస్థాయిలో సుమారు 20 సంవత్సరాలుగా దళిత కుల పోరాట సమితి అనేక సమస్యలపై పని చేసిందన్నారు. మన రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు భారత రాజ్యాంగానికి ఒక ప్రజాస్వామ్యం విశ్వాసాన్ని తెలిపాయన్నారు. అయినా మనదేశంలో భారత రాజ్యాంగం అమలు చేయటం లేదని, మనం పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను పక్కదారి పట్టించే విధంగా చూస్తున్నారని వారికి కాపాడుకోవాల్సిన అవసరం మనందరి పైన ఉందని ఆయన అన్నారు. కులాలు పార్టీలు, మతాలకు అతీతంగా మన సంఘాలు ప్రజాస్వామ్య పద్ధతిలో కషి చేయాలని పిలుపునిచ్చారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - పొదలకూరు : పేదల ఇళ్ల వద్దకే పింఛన్ల పంపిణీని చేరువు చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కిందని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నల్లబాలెంలో శనివారం వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. సర్వేపల్లిలో మట్టి రోడ్డు కనిపించకుండా సిమెంట్ రోడ్లు వేశామని తెలిపారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అలసిపోయానని, అప్పుల పాలయ్యానని చెబుతున్నారని ఎద్దేవా చేశారు. తొలుత గ్రామంలో రూ. 23.94 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. జెడ్‌పిటిసి తెనాలి నిర్మలమ్మ, వైసిపి నాయకులు జి.గోపాల్ రెడ్డి, బి. సురేష్ కుమార్ రెడ్డి, పి .రమ ణారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, పోల్ రెడ్డి, నారాయణరెడ్డి, వి శ్రీనివాసులు రెడ్డి ఉన్నారు.



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి కాకాణి

రోడ్డు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - లింగసముద్రం : మండలంలోని తిమ్మారెడ్డిపాలెం నుంచి వలేటివారి వారిపాలెం మండలంలోని అయ్యవారిపల్లి వరకు నిర్మిస్తున్న తారు రోడ్డుకు ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి శనివారం తిమ్మారెడ్డిపాలెం పంచాయితీలోని సింగర పాలెం వద్ద భూమిపూజ చేశారు. తిమ్మారెడ్డిపాలెం నుంచి ప్రారంభ మయ్యే ఈ రోడ్డు వెంగళాపురం, యర్రారెడ్డిపాలెం గ్రామాల మీదుగా అయ్యవారిపాలెం వరకు వేసే రోడ్డుకు రూ. 7.77 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు ఎంఎల్ఎ తెలిపారు. పనులు వేగవంతంగా జరుగు తాయన్నారు. దీనివల్ల అయ్య వారిపల్లి, మాలకొండ, పామూరు, ఇతర గ్రామలతో పాటు జాతీయ రహదారికి దూరం తగ్గుతుం దనాన్రు. మండల పరిషత్ అధ్యక్షులు పెన్నా కృష్ణయ్య, తహశీల్దార్ శ్రీచరణ్, ఎంపిడిఓ శేషుబాబు, డిప్యూటీ తహశీల్దార్ టి.ప్రసాద్, వైసిపి మండల కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి, గ్రామ సర్పంచ్ కె.పద్మావతి,ఎంపిటిసి దగ్గు వెంకటేశ్వర్లు,జెసిఎస్ కన్వీనర్ వరికూటి క్రిష్ణారెడ్డి, సర్పంచ్‌లు వంటేల శ్రీనివాసులు,డబ్బుగొట్టు మల్లి ఖార్జున, కె.క్రిష్ణారెడ్డి, బక్క ముంతలు ఓంకారం, వెన్నపూస కొండారెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి

విద్యుత్ బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-నెల్లూరు :విద్యుత్ శాఖకు సంబంధించిన రెవెన్యూ వసూళ్లను వేగవంతం చేయాలని, సకాలంలో వసూళ్లను రాబడితేనే సంస్థ మనుగడ సాధింస్తుందని జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ అన్నారు. శనివారం నగరంలోని విద్యుత్తు భవన్‌లో విద్యుత్ అధికారులతో రెవెన్యూ బకాయిల వసూళ్లకు సంబంధించిన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికా రులనుద్దేశించి ఎస్‌ఈ వి. విజయన్ మాట్లాడుతూ రెవెన్యూ వసూళ్లను వేగవంతం చేయాలన్నారు. జిల్లాలోని రెవెన్యూ బకాయిలు ఎక్కువగా ఉన్న సెక్షన్స్ కు నోడల్ ఆఫీసర్స్ ను నియమించడం జరిగిందని నోడల్ ఆఫీసర్స్ ప్రతిరోజు వారికి నిర్దేశించిన సెక్షన్స్ లో కలెక్షన్స్ మానిటరింగ్ చేసి రెవిన్యూ బకాయిలను రాబట్టాలన్నారు. మన సంస్థ వినియోగదారునికి 30 రోజులు విద్యుత్ ఇచ్చి తర్వాతనే విద్యుత్ బిల్లులు అడుగుతున్నా మని కాబట్టి రెవెన్యూ వసూళ్లలో ఎవరు అలసత్వం ప్రదర్శించవద్దని రెవెన్యూ వసూళ్లు రాబడితేనే సంస్థ మనుగడ సాధిస్తుందన్నారు. ఒక యూనిట్ దాదాపు రూ.12లు చెల్లించి విద్యుత్ కొనుగోలు చేస్తున్నామని, డబ్బులు ముందుగా చెల్లిస్తేనే మనకు పక్క రాష్ట్రాల నుంచి కానీ గ్రిడ్ నుంచి కానీ విద్యుత్తును తెచ్చుకోగలమని కాబట్టి ప్రతి ఒక్క అధికారి సిబ్బంది తన బాధ్యతగా రెవిన్యూ వసూళ్లను పెంచాలని కోరారు.అలాగే పంచాయతీలకు కూడా నిధులు విడుదలయ్యాయని వారిని సంప్రదించి మనకు రావాల్సిన బకాయిలు రాబట్టుకోవాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ విద్యుత్ బకాయిలు కూడా చాలా ఎక్కువగా ఉన్నాయని సంబంధిత అధికారులు దీనిపై దష్టి సారించాలని నెలకు 30 రూపాయలు చెల్లించాల్సిన రైతులు కూడా చాలామంది ఉన్నారని కాబట్టి రైతులు వారు నెలకు చెల్లించే 30 రూపాయలు వెంటనే కట్టించవలసిందిగా ఆదేశించారు.



వి విజయన్, ఎస్ఇ

అద్దంకి సభకు 'సిద్ధం' కావాలి..!

-మూడు జిల్లాల ముఖ్య నేతల భేటి

-15 లక్షల భారీ జనసమీకరణకు ప్రణాళికలు

-ఎంపిగా కొత్త అభ్యర్థి వస్తారు- విజయసాయిరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

అద్దంకి నియోజకవర్గం మేదరమెట్ల వద్ద జరిగే సిద్ధం సభకు పెద్ద ఎత్తున తరలొచ్చి విజయవంతం చేయాలని వైసిపి రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి తెలిపారు. శనివారం నెల్లూరు నగరంలోని వైసిపి జిల్లా కార్యాయలంలో తిరుపతి, నెల్లూరు, ప్రకాశం జిల్లా ముఖ్యనేతలతో ఆయన భేటి అయ్యారు. ఎంపి, ఎంఎల్ఎ, ఎంఎల్‌సిలతో సమావేశం నిర్వహించారు. మార్చి 3న జరిగే సిద్ధం సభను నెల్లూరు జిల్లా వ్యాపితంగా పెద్ద ఎత్తున తరలివచ్చేలా చూడాలని పిలుపు నిచ్చారు. ఇప్పటి వరకు భీమిలి, ఏలూరు, రాప్తాడు సభలను మించి మేదరమెట్ల సభ నిర్వహించాలని చెప్పారు. సుమారు 15 లక్షల మందితో సభ నిర్వహిస్తున్నామని అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేసుకోవాలని నేతలను కోరారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువచేయాలని చెప్పారు. అందుకే ఎక్కువ మంది ప్రజలను తరలిస్తే పార్టీకి అనుకూలంగా మారుతారన్నారు. ఆర్‌టిసి, ప్రయివేటు బస్సులతో పాటు, ప్రయివేటు వాహనాలను సభకు సిద్ధం చేయాలని అందుకు బాధ్యతలు తీసుకోవాలన్నారు. వారం రోజుల్లో నెల్లూరు పార్లమెంట్ స్థానానికి ఎవరు పోటీచేస్తారో అభ్యర్థిని ప్రకటిస్తామన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షుడిని రెండు, మూడు రోజుల్లో ఫైనల్ చేస్తామన్నారు. రాజ్యసభ స్థానానికి రాజీనామా చేసిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఎవరూ దూషించలేదని, ఆయన పైన ఎలాంటి ఆరోపణలు చేయలేదన్నారు. సమీక్ష సమావేశంలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, రీజినల్ కో -ఆర్డినేటర్ చెవిరెడ్డి బాస్కర్‌రెడ్డి, ఎంఎల్ఎలు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, మేకపాటి విక్రమ్‌రెడ్డి, కిలివేటి సంజీవయ్య, అన్న వెంకటరాంబాబు, కెపి నాగార్జున, ఎంఎల్‌సిలు పి. చంద్రశేఖర్‌రెడ్డి, బల్లి కళ్యాణ్ చక్రవర్తి, మేరిగ మురళీ, నాయకులు మేకపాటి రాజారెడ్డి, ఆనం విజయకుమార్‌రెడ్డి, వంకి పెంచలయ్య, మన్నెమాల సుకుమార్‌రెడ్డి ఉన్నారు.

'ఇంటూరి' అభ్యర్థిత్వంపై అనుమానాలు

- 'మానుగుంట' వైపు సైకిల్ చూపు..!

-బిసి అభ్యర్థిని దింపే యోచనలో టిడిపి ఉందా..

-కందుకూరులో టిడిపికి ఎన్నో కృష్ణుడు వస్తాడో..

ప్రజాశక్తి-కందుకూరు : టిడిపి తొలి జాబితాలో కందుకూరు నియోజ కవర్గానికి శాసనసభ ఎన్నికల అభ్యర్థిని ప్రకటించకపోవడంతో ఇంటూరి నాగేశ్వరరావు రాజకీయ భవిష్యత్తుపై అనుమానాలు చెలరేగుతున్నాయి. ఇంటూరి నాగేశ్వరరావు కందుకూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి. తొలి జాబితా ప్రకటన విషయం శుక్రవారం తెలియడంతో ఇంటూరి నాగేశ్వరరావు పేరు అందులో ఉండి తీరుతుందని నియోజకవర్గంలోని పార్టీ కార్యకర్తలు భావించారు. రేపటి జాబితాలో ఇంటూరి పేరు ఉంటుందంటూ శుక్రవారం సాయంత్రమే నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. కొందరు పార్టీ కార్యకర్తలు ఇంటూరి అభిమానులు శనివారం ఉదయానికల్లా బాణాసంచా స్వీట్లు సిద్ధం చేసుకున్నారు. తొలి జాబితాలో ఇంటూరి పేరు రాగానే పెద్దపెట్టిన బాణా సంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేయాలని వారంతా సమాయత్త మయ్యారు. తీరా తొలి జాబితా వచ్చింది. ఇంటూరి పేరు లేదు. కందుకూరు నియోజకవర్గానికి అసలు అభ్యర్థిని ప్రకటించలేదు. దీంతో నియోజకవర్గ టిడిపి తెరపై ఎన్నో కష్ణుడు వస్తాడోనని కార్యకర్తలు ఉత్కఠతతో ఎదురుచూస్తున్నారు. ఈ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీకి మొదటి కష్ణుడు ఇంటూరి రాజేష్.. గత శాసనసభ ఎన్నికల్లో ఓడిన తర్వాత పోతుల రామారావు రాజకీయంగా క్రియాశీలత చూపకపోవడంతో స్థానిక సంస్థల ఎన్నికలకు ముందుగా 'నేనున్నాను.. అంటూ ఇంటూరి రాజేష్ రంగ ప్రవేశం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మద్దతుతో పోటీ చేసిన అభ్యర్థులకు రాజేష్ ఆర్థిక సాయం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసిన కొన్ని నెలల తర్వాత ఇంటూరి నాగేశ్వరరావు రెండో కృష్ణుడిగా తెర మీదకు వచ్చారు. రాజేష్, నాగేశ్వరావు ఒకే ఊరివారే. పైగా దాయాదులు.. రెండో కష్ణుడిగా వచ్చిన నాగేశ్వరరావు విజృంభణకు రాజేష్ ఆగలేకపోయారు. మాజీ ఎంఎల్ఎ దివి శివరాం అండదండలతో నియోజకవర్గ సమన్వయ కమిటీ నాగేశ్వరరావు నాయకత్వానికి మద్దతు పలికింది. నాగేశ్వరరావుకును అధిష్ఠానం నియోజకవర్గ ఇన్‌ఛార్జిఆ నియమించింది. రెండేళ్ల కిందట జరిగిన నాటి నుంచి నాగేశ్వరరావు అన్నీ తానై నియోజ కవర్గంలో పార్టీ కార్యక్రమాలను నిర్వహి స్తున్నారు. ఇక అంతా నాగేశ్వరరావు మయమే అనుకుంటున్నా సమయంలో మూడు నెలల కిందట మాజీ ఎంఎల్ఎ పోతుల రామారావు మూడో కష్ణుడిగా రంగ ప్రవేశం చేశారు. గత శాసనసభ ఎన్నికల్లో ఓడిన తనకే మరోసారి అవకాశం కల్పించాలని అధిష్టానాన్ని కోరుతున్నారు. శ్రీకష్ణ పాత్రలు పరిసిథతి అంతటితో ఆగలేదు. బడా వ్యాపరవేత్త కోటపాటి జనార్ధన్‌రావు నాలుగో కష్ణడిగా రంగ ప్రవేశం చేశారు. టికెట్ బరిలో తాను ఉన్నా అంటూ అధిష్టానానికి విన్నవిం చుకుం టున్నారు. కందుకూరు పట్టణానికి చెందిన ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్ మద్దతు జనార్ధన్‌రావుకే ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఒకనాడు ఇంటూరి నాగేశ్వరరావుకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి పదవి రావడంలో కీలకపాత్ర వహించిన మాజీ శాసనసభ్యుడు దివి శివరాం ఇప్పుడు అంతగా నాగేశ్వరరావు పట్ల ఆసక్తి చూపటం లేదు. ఇద్దరి కృష్ణల పోటాపోటీలు అటు ఉంచితే వైసిపి ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి టిడిపికిలోకి వస్తారేమో నన్నది ఎదురు చూడటం కూడా తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం కందుకూరు నియోజకవర్గ అభ్యర్థిని ప్రకటించక పోవడానికి ప్రధాన కారణమనే ప్రచారం సాగుతోంది. వైసిపి మానుగుంట మహీధర్ రెడ్డి కి బదులు ఈసారి యాదవ సామాజిక వర్గానికి చెందిన కటారి అరవిందకు నియోజకవర్గ పార్టీ సమన్వయకర్తగా నియమించింది. దీంతో మహీధర్ రెడ్డి అభిమానులు కొందరు ఆయనను టిడిపిలోకి వెళ్లాలని ఒత్తిడి చేస్తున్నారు. పార్టీ మారే ఉద్దేశ్యం తనకు ఏమాత్రం లేదని మహీధర్ రెడ్డి చెబుతున్నప్పటికీ జిల్లాలో మారుతున్న రాజకీయ సమీ కరణాల్లో సరికొత్త ప్రచారాలకు ఊతమిస్తున్నాయి. నెల్లూరు లోక్‌సభ నియోజ కవర్గానికి వైసిపి అభ్యర్థిగా భావిస్తున్న రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కొద్దిరోజుల కిందటే పార్టీకి రాజీనామా చేశారు. సైకిల్ ఎక్కి ఎన్నికల బరిలో దిగాలంటూ ఆయనతో టిడిపి మంతనాలు సాగిస్తోంది. వేమిరెడ్డితో మహీధర్ రెడ్డికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. వేమిరెడ్డి కోరిక మేరకు టిడిపి అవకాశం ఇస్తే మహీధర్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరి సైకిల్ సవారితో ఎన్నికల బరిలోకి దిగుతాడనే విశ్లేషణలు వస్తున్నాయి. వేమిరెడ్డికి సన్నిహితుడైన నెల్లూరు కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రూపుకుమార్ పేరు కూడా కందుకూరు నియోజకవర్గానికి వినిపిస్తోంది. కందుకూరు నియోజకవర్గంలో ఇప్పటికే యాదవ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని వైసిపి నియ మించడంతో టిడిపి కూడా సామాజిక వర్గీయులై ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించాలని డిమాండ్ సైకిల్ శ్రేణుల్లోని కొన్ని వర్గాల నుంచి వస్తోంది. టిడిపి పార్టీ ప్రకటించిన తొలి జాబితాలో నెల్లూరు తో పాటు ప్రకాశం, బాపట్ల ,గుంటూరు, కృష్ణ, ఎన్‌టిఆర్ జిల్లాల్లో యాదవ సామాజిక వర్గీయులు ఎవరికీ అభ్యర్థిత్వం దక్కలేదు. ఈ నేపథ్యంలో టిడిపి అధిష్ఠానం యాదవ సామాజిక వర్గ నేతను కందుకూరు బరి నుంచి దింపుతా దేమోనని ప్రచారం ఊపందుకుంది. ఇక ఐదో కష్ణుడిగా భావిస్తున్న మహీధర్ రెడ్డి ఆరో కష్ణుడిగా ప్రచారంలో ఉన్న రూపు కుమార్ యాదవుల్లో ఒకరు అసలు సిసలు కష్ణులు అవుతారా? లేక ఇంటూరి నాగేశ్వరరావుకే అభ్యర్థిత్వం లభిస్తుందా అనేది వేచి చూడాలి.



ఇంటూరి నాగేశ్వరరావు



ఇంటూరి రాజేష్



పోతుల రామారావు



కోటపాటి జనార్ధన్‌రావు

బిసిల అభివృద్ధే ధ్యేయం

ప్రజాశక్తి -పొదలకూరు :బిసిల సమస్యల పరిష్కారం, వారి అభివద్ధే ధ్యేయంగా పని చేస్తామని బిసి సంక్షేమ సంఘం జిల్లా జాయింట్ సెక్రటరీ వేపూరి వెంకటేశ్వర్లు గౌడ్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని మర్రిపల్లిలో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. వెంకటేశ్వర్లు గౌడ్, మండల అధ్యక్షులు వెంపులూరు.మోహన్, మండల యువత అధ్యక్షులు పచ్చారు. దశయ్య మాట్లా డుతూ రాష్ట్ర జనాభాలో అత్యధిక శాతం ఉన్న బిసిలు రాజకీయంగా ఎదిగేందుకు తమ సంఘం దోహద పడుతుందన్నారు. బిసిలు సామాజికంగా, ఆర్థికంగా ఎదిగేందుకు తమ వంతు తోడ్పాటునందిస్తామన్నారు. బిసిల్లో కులాలను విభజించి పాలించే సూత్రాన్ని మానుకోవాలని హితవు పలికారు. బిసి సంఘం నేతలు వెంకటేశ్వర్లు గౌడ్ మోహన్ గ్రామస్తులు సేలవపాల మాలతో సన్మానించారు. శంకరయ్య గౌడ్ ,వెంపులూరి. కష్ణయ్య,వెంకటేశ్వర్లు, హరి,తిరుపాల్ ,రావుల ముత్యం గౌడ్,పచ్చారు. పెంచలయ్య ఉన్నారు.



'మాలకొండ'లో యాత్రికుల సందడి


ప్రజాశక్తి - వలేటివారిపాలెం : మాలకొండ శ్రీ మల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి సన్నిధిలో పలువురు ప్రముఖులు స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శనివారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి తర్లాడ రాజశేఖర్ సతీసమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు ఆలయ అధికారులు వారికి ఘన స్వాగతం పలికారు. గర్భగుడిలో ప్రధాన అర్చకులు గౌరీ శంకర్ విక్కిరాల నరసింహచార్యులు ఘనంగా సత్కరించారు. కనిగిరి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ముక్కుఉగ్ర నరసింహ రెడ్డి అను చరులతో కలిసి మాలకొండ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు మరో టిడిపి నేత కోటపాటి జనార్ధన రావు స్వామి వారిని దర్శించుకున్నారు. మాలకొండకు వచ్చిన భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా దేవస్థానం డిప్యూటీ కమిషనర్ కెబి శ్రీనివాసరావు తగిన ఏర్పాట్లు చేశారు.



హైకోర్టు జడ్జి దంపతులకు స్వాగతం పలుకుతున్న అర్చకులు

మాలకొండ ఆదాయం రూ.7,94,264

మండలంలోని మాలకొండ లక్ష్మీనరసింహస్వామికి శనివారం వివిధ మార్గాల నుంచి రూ.7,94,264 ఆదాయం లభించినట్లు ఆలయ డిప్యూటి కమీషనర్ కెబి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.



'ఇంటూరి' ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని 32వ వార్డు విజయనగర్ కాలనీ బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా నియోజ కవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు, ఇతర నాయకులు పాల్గొని కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఆర్థిక నేరస్తుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం ప్రజల దౌర్భాగ్యమని ఇంటూరి నాగేశ్వరరావు విమర్శించారు. కందుకూరులో ఈ ఐదేళ్లలో ఏమి అభివృద్ధి జరిగిందో వైసిపి నేతలు చెప్పాలన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు తెలుగుదేశం, జనసేన కూటమికి అధికారం అప్పగించాలని డిసైడ్ అయిపోయారన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను వార్డు అధ్యక్షుడు ముప్పవరపు వేణు, పోకూరి రాంబాబు, అతంటి వరప్రసాద్ ఓరుగంటి రామ్మూర్తి, గొల్లప్రోలు కొండలు, గుండా వెంకటరావు, బండారు వేణు, శంకర్, మన్నేపల్లి శీను, ముప్పవరపు కష్ణ, ముప్పవరపు రమేష్, జీవన్ నాయకులు గోచిపాతల మోషే, చదలవాడ కొండయ్య, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, వడ్డెళ్ల రవిచంద్ర, రాయపాటి శ్రీనివాసరావు, పువ్వాడి మౌనిక, షేక్ మున్నా, షేక్ సలాం ఉన్నారు.

ట్రాఫిక్ సమస్యపై స్పందించని ఎంఎల్ఎ

రోడ్డు విస్తరణ పనులను చేపట్టాలని సిపిఎం ఆధ్వర్యంలో మానవహారం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి స్పందించని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి తీరుపై నిరసిస్తూ శనివారం మున్సిపల్ పరిధిలోని సోమశిల రోడ్డు సెంటర్ వద్ద సిపిఎం నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంటా లక్ష్మీపతి, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్ సందాని మాట్లాడుతూ నిరంతరం ఆర్‌టిసి డిపో నుండి సోమశిల సెంటర్ వరకు ట్రాఫిక్ జామ్ కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. నెల్లూరుపాలెం నుండి ఆర్‌టిసి డిపో వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఆర్‌టిసి నుండి సోమశిల సెంటర్ వరకు రోడ్డు విస్తరణ పనులు నిలిచిపోయినట్లు తెలిపారు. కొందరి స్వార్థం కోసం రోడ్డు విస్తరణ పనులు చేపట్టలేదని తెలిపారు. అందుకు అధికారపార్టీకి చెందిన కొంతమంది అడ్డుపడుతున్నారన్నారు. గత పది సంవత్సరాల నుండి ఆర్‌టిసి నుండి సోమశిల రోడ్డు వరకు విస్తరణ నిలిచిపోయాయన్నారు. 10 సంవత్సరాల నుండి మేకపాటి



ఆందోళన చేపడుతున్న సిపిఎం నాయకులు

కుటుంబం నియోజకవర్గాన్ని పాలిస్తున్నారని, అనేకసార్లు ఈ ప్రాంతంలోనే కారులో తిరుగుతూ ఉన్నారని తెలిపారు. కానీ ఈ సోమశిల సెంటర్లో ట్రాఫిక్ సమస్య గమనించడం లేదా అని ప్రశ్నించారు. ఆత్మకూరు డివిజన్ కేంద్రం ఈ ప్రాంతానికి వేలసంఖ్యలో ప్రజలు అనేక పనుల నిమిత్తం ఇక్కడికి రాకపోకలు జరుగుతూ ఉంటాయన్నారు. కానీ ప్రజలు ఈ రోడ్డుపై నడవలేని పరిస్థితి అని, ఒక లారీ వచ్చిందంటే, అరగంట పడుతుందని, ఆ సెంటర్లో తిరిగి పోవడానికి అరగంట పడుతుందని తెలియజేశారు. అలాంటి ట్రాఫిక్ ఇబ్బందులను పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ సమస్యను వెంటనే ఎంఎల్ఎ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రోడ్డువిస్తరణ పనులు చేయించాలని కోరారు. నిరంతరం రద్దీగా ఉన్న ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉందని, వెంటనే తగుచర్యలు తీసుకోవాలని వారు కోరారు. స్థానిక 20వ వార్డు కౌన్సిలర్ సూరా భాస్కర్‌రెడ్డి ఈ ధర్నాకు మద్దతు తెలిపి ధర్నాలో పాల్గొని మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్యపై సిపిఎం ధర్నా చేయడంపై వారిని అభినందిస్తున్నామన్నారు. ఏ నాయకుడు గాని, అధికార పార్టీ గాని ఈ ప్రజా సమస్యలపై ఇంతవరకు గళం విప్పిన వాళ్లు లేరని తెలియజేశారు. సిపిఎం పోరాటానికి తమ మద్దతు ఉంటుందని, గత పది సంవత్సరాల నుండి రోడ్డు విస్తరణ పనుల జాప్యం జరుగుతుందంటే ప్రజాప్రతినిధి అధికార పార్టీకి ఎంత గౌరవం ఉందో అర్థమవుతుందన్నారు. అధికార యంత్రాంగం వెంటనే పరిశీలించాలని తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వాగాల శ్రీహరి, ఐద్వా నాయకురాలు గుల్జార్ బేగం, డివైఎఫ్ఐ నాయకులు నంద శీను, గద్దర్ బాబు, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ఇసుక అక్రమ తవ్వకాలను ఆపాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఇసుక అక్రమ తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని, లేని పక్షంలో టిడిపి ఆందోళన చేపడుతుందని ఆత్మకూరు టిడిపి నాయకులు పేర్కొన్నారు. శనివారం టిడిపి పిలుపుమేరకు ఆత్మకూరు రూరల్ మండలంలోని అప్పారావుపాలెం గ్రామ సమీపంలో ఉన్న ఇసుక రీచ్ వద్ద అక్రమంగా ఇసుకను తరలిస్తుండడంతో టిడిపి నేతలు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఇసుకను అక్రమంగా దొంగ బిల్లులతో చలామణి చేస్తూ ఇసుకను పక్క జిల్లాలకు, పక్క రాష్ట్రాలకు అమ్ముకుంటూ కోట్ల రూపాయలను దోచుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరిని ఎండగడుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఆత్మకూరు రూరల్ టిడిపి అధ్యక్షులు సుంకర పెంచలచౌదరి, ఆత్మకూరు పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, మాజీ తెలుగు ఉపాధ్యక్షులు పెలికిటి వెంకటేశ్వర్లు నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు తోడేటి వెంకయ్య, పయ్యావుల మారుతినాయుడు, శేషారెడ్డి, అప్పారావుపాలెం గ్రామస్తులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




వినతిపత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

ఒపిఎస్ అమలు చేయాలని యుటిఎఫ్ నాయకుల వినతి

ప్రజాశక్తి-విడవలూరు

ఉపాధ్యాయ ఉద్యోగులకు పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విడవలూరు యుటిఎఫ్ నాయకులు శనివారం అన్ని రాజకీయ పార్టీ నాయకులను కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం తమ ఇచ్చినటువంటి నిర్ణయాలను తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్, అధ్యక్షులు శ్రీనివాసులు, ఆర్.సీనయ్య, సీనియర్ నాయకులు ఎం.మస్తానయ్య, వెంకటేశ్వర్లు, సురేంద్ర, శ్రీనివాసులు, ప్రసాద్ రాజు, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.



జనసేనలో పలువురు చేరికలు

ప్రజాశక్తి-కావలి : కావలి జనసేన పార్టీ ఆఫీస్‌లో శనివారం అత్యధిక సంఖ్యలో యువత కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్‌తో కండువాలు కప్పించుకొని జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ మాట్లాడుతూ స్వచ్ఛందంగా యువత నాని ఆధ్వర్యంలో అశేషంగా వచ్చి పార్టీ కండువాలు కప్పించుకున్న సైనికులకు శుభాకాంక్షలు తెలిపారు. కావలి నియోజకవర్గంలో జనసేన పుంజుకుంటోందని, బలపడుతుండడానికి నిదర్శనమని తెలిపారు. కావలిలో రోజురోజుకీ అళహరి సుధాకర్ వెంటే తాము నడుస్తామని, పార్టీ కోసం పవన్‌కళ్యాణ్ కోసం మేము అంటూ వస్తున్న ఆదరణ చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందన్నారు. కావలి నియోజకవర్గంలో తమ పార్టీకి అత్యధిక ఓటింగ్ శాతం ఉండని ఖచ్చితంగా చెప్పగలనన్నారు. అదేవిధంగా అత్యధిక శాతం నాయకులు, జనసైనికులు, వీరమహిళలు ఒక క్రమశిక్షణతో తనవెంట నడవడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయి, అధికార ప్రతినిధి రవితేజ, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షుడు ఆలా శ్రీనాథ్, వార్డ్ అధ్యక్షులు జాని, జిలాని, రూరల్ మండల అధ్యక్షుడు వెంకయ్య, కృష్ణయ్య, టౌన్ వైస్‌ప్రెసిడెంట్ నాగార్జున, శ్రీను, నవీన్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు 'కాకర్ల' కృతజ్ఞతలు

ప్రజాశక్తి-ఉదయగిరి



మాట్లాడుతున్న కాకర్ల సురేష్

టిడిపి పోటీ చేస్తున్న అసెంబ్లీ స్థానాల్లో శనివారం విడుదలైన మొదటి జాబితాలో ఉదయగిరి నియోజకవర్గం నుంచి తన పేరును ప్రకటించడంపై టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు కాకర్ల సురేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన వింజమూరు మండలం బొమ్మరాజుచెరువు గ్రామంలోని క్యాంపు కార్యాలయంలో కాకర్ల సురేష్ విలేకరులతో మాట్లాడారు. తనకు మొదటి జాబితాలోని ఉదయగిరి నుంచి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించిన టిడిపి జాతీయ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొల్లినేని వెంకట రామారావు, స్థానిక ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంఎల్ఎ కంభం విజయరామిరెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల అధ్యక్షులు క్లస్టర్ ఇన్‌ఛార్జులు, మహిళా నాయకులు అందరి సహకారంతో టిడిపి అత్యధిక మెజార్టీతో గెలవబోతుందని ఆశాభవం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో ఉదయగిరి కోటపై టిడిపి జెండా ఎగురుతుందన్నారు. సమావేశంలో టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిడిఒ ఈశ్వరమ్మ

843 గృహాలకు రిజిస్ట్రేషన్ పూర్తి

ప్రజాశక్తి-ఉదయగిరి

మండలంలో జగనన్న పక్కా గృహాల రిజిస్ట్రేషన్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపిడిఒ డి.ఈశ్వరమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆమె మాట్లాడుతూ మండలంలో 989 గృహాలకు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 843 గృహాలకు రిజిస్ట్రేషన్ పూర్తి చేశామన్నారు. మిగిలిన గృహాల రిజిస్ట్రేషన్లు కార్యదర్శులు త్వరగా పూర్తి చేయించాలన్నారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

కావ్య క్రిష్ణారెడ్డి ఎంపికపై హర్షం

ప్రజాశక్తి-కావలి



మాట్లాడుతున్న కావ్య క్రిష్ణారెడ్డి

కావలి నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా కావ్య క్రిష్ణారెడ్డిని నియమించడంపై తెలుగు తమ్ముళ్లు హర్షం వ్యక్తం చేశారు. మొదటి జాబితాలోనే పేరు రావడంతో బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు. కావలి టిడిపి కార్యాలయం తెలుగు తమ్ముళ్ల సంబరాలతో కళకళ లాడింది. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కావలి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ తనను కావలి టిడిపి అభ్యర్థిగా నియమించినందుకు చంద్రబాబుకు, పవన్‌కళ్యాణ్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. కావలిని కాపు కాసేందుకు ఎప్పుడూ ఉంటానని, ప్రతిఒక్కరినీ కలుపుకుంటూ పోతానని, మంచి మెజారిటీతో గెలిపించాలన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. వ్యవసాయం, పారిశ్రామికరంగం రెండింటి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. శాంతిభద్రతలు కాపాడడానికి, ప్రశాంత వాతావరణం కల్పించడానికి కృషి చేస్తానన్నారు. కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి వైపు పయనింపజేస్తానని తెలిపారు. కావలి నియోజకవర్గ మాజీ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ కావ్య క్రిష్ణారెడ్డికి తొలి జాబితాలో పేరు రావడం సంతోషకరమన్నారు. టికెట్ ఎవరికిచ్చినా గెలుపునకు కృషి చేస్తామని, తెలుగుదేశం జెండా ఎగుర వేయడం జరిగిందని చంద్రబాబుకు చెప్పారన్నారు. కల్మషాలు లేకుండా కలిసి పనిచేస్తామని తెలిపారు. వలంటీర్లను చూసి ఎవ్వరూ భయపడాల్సిన అవసరం లేదని, రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమని, అందిరికీ అన్ని పథకాలు అందిస్తామని తెలియజేశారు. భారీ మెజారిటీతో గెలిపిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, పట్టణ కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శిలు మలిశెట్టి వెంకటేశ్వర్లు, మొగిలి కల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, బీద గిరిధర్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



విద్యాసామగ్రి అందజేత

ప్రజాశక్తి-కావలి : శ్రీసాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముసునూరులోని కస్తూరిదేవి కళాశాలలో శనివారం పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు విద్యాసామగ్రి అందజేశారు. విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్స్, షార్ప్ నర్స్, ఎరైజర్స్, స్కేల్స్, హాల్‌టికెట్ పౌచ్‌లు పిల్లలకు అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంధ్యారాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పేద విద్యార్థులను ప్రోత్సహిస్తూ శ్రీ సాయి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో వారిని ఉత్సాహపరుస్తూ నూతన పరీక్షా సామగ్రిని అందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా శ్రీ సాయి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పొన్నగంటి మాధవి మాట్లాడుతూ అమెరికాకు చెందిన సహృదయా ఫౌండేషన్ చైర్మన్ తాడివాక బింధు వారి టీమ్ సభ్యులు సహకారంతో పేదవిద్యార్థులకు సహకారం అందించామన్నారు. సహృదయా ఫౌండేషన్ వారి సహకారంతో ఇవేకాకుండా అనేక సేవా కార్యక్రమాలలో పాలుపంచుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. మంజుల, హెప్సిసైమన్, ప్రవీణ, రాజేశ్వరీ, వరలక్ష్మి, శ్రీ సాయి ట్రస్ట్ సభ్యులు అళహరి పద్మావతి, తొట్టెంపూడి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలు ప్రారంభం



ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని నందవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ విశాలాక్షి సమేతా శ్రీ విశ్వేశ్వరస్వామి దేవాలయం ప్రతిష్టాపన మహోత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు ఫిబ్రవరి 24నుండి 28వరకు జరుగుతాయని ఆలయ కమిటీ చైర్మన్ గొర్ల శ్రీరాములు సభ్యులు కృష్ణారెడ్డి, మోహన్ తెలియజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంచి పరమేశ్వర రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఇంట్లో చోరీ

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని పాతదేవరాయపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి కత్తి నరసింహులు ఇంట్లో గుర్తు తెలియని దుండగలు చోరీకి పాల్పడ్డారు. ఇంటి యజమానులు అనుమసముద్రంపేటలోని తమ బంధువుల ఇంటికి వెళ్లి వచ్చేలోపు దుండగలు బీరువాలో ఉన్న రెండు సవర్ల బంగారు నగలు, రూ.12వేలు నగదు ఎత్తు కెళ్లారు. ఇంటి యజమాని వెంటనే పోలీసులకు సమాచారం అందించగా ఎస్ఐ వచ్చి చోరీ జరిగిన విధానాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పార్టీ బలోపేతానికి కృషి

ప్రజాశక్తి-బిట్రగుంట :



సుసంపన్నమైన రాష్ట్రాభివృద్దే ధ్యేయంగా, ప్రజల సంక్షేమానికి కఠోరమైన శ్రమతో వినూత్నమైన పథకాలు అమలు చేస్తున్న నేటి యువతకు స్ఫూర్తిప్రదాత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రి చేసుకోవడానికి, కావలిలో ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని మూడోసారి ఎంఎల్‌ఏగా గెలిపించడానికి కృషి చేస్తానని, ఎన్ని కుట్రలు చేసినా జరగనున్న ఎన్నికల్లో కావలి నియోజకవర్గంలో వైసిపి జెండాను ఎగురవేస్తామని కావలి సీనియర్ నాయకులు, కందుకూరు నియోజకవర్గ పరిశీలకులు మన్నెమాల సుకుమార్‌రెడ్డి ప్రతిజ్ఞ చేశారు. మన్నెమాల సుకుమార్‌రెడ్డి వైసిపిలో తిరిగి పార్టీలో పునరాగమనంతో మండల కేంద్రమైన అల్లూరు, కావలి నుంచి వేలాదిమంది వైసిపి నాయకులు, కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీగా బయల్దేరి బోగోలు మండలంలోని కొండ బిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో మొక్కులు చెల్లించారు. ఆలయానికి చేరుకున్న మన్నెమాల సుకుమార్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద నాయకులు, కార్యకర్తలు భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను మళ్లీ పార్టీలోకి తీసుకున్నందుకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి, తదితర నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.



రాధాకృష్ణమూర్తి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

రాధాకృష్ణమూర్తి సంతాపసభ

ప్రజాశక్తి-కావలి

ప్రముఖ విద్యావేత్త, జవహర్ భారతి కళాశాల మాజీ అధ్యాపకులు డాక్టర్ దీపాల రాధాకృష్ణమూర్తి సంతాపసభను శనివారం కావలి రెడ్‌క్రాస్ భవనంలో నిర్వహించారు. రెడ్‌క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ అధ్యక్షతన శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో జవహర్ భారతి కళాశాల మాజీ అధ్యాపకులు డాక్టర్ రామిరెడ్డి మల్లికార్జున రెడ్డి, డాక్టర్ ఎ.మధుసూదనరావు, లైబ్రేరియన్ డాక్టర్ డి.వెంకటరావు, సీనియర్ పాత్రికేయులు ఎస్.జయప్రతాప్ రెడ్డి తదితరులు దీపాల రాధాకృష్ణమూర్తి జీవిత విశేషాలను వివరించారు. డాక్టర్ మధుసూదన్ రావు మాట్లాడుతూ తనజీవితకాలం మొత్తం సమాజహితానికి అర్పించారని, సర్వహితైషి అనే సంస్థ స్థాపించి పర్యావరణహిత కార్యక్రమాలు నిర్వహించారన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ప్రతినిధులు డి రవి ప్రకాష్, జి.ప్రసన్నాంజనేయులు, కె హరినారపరెడ్డి, పి మురళీధర్ రెడ్డి, ఓరుగంటి వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో నిర్వహణపై శిక్షణ




మాట్లాడుతున్న ఎంపిడిఒ ఈశ్వరమ్మ

ప్రజాశక్తి-ఉదయగిరి

పల్స్ పోలియోపై ఉపాధ్యాయులకు గండిపాలెం పిహెచ్‌సి వైద్య అధికారిని శివకల్పన శిక్షణ ఇచ్చారు. శనివారం స్థానిక స్త్రీశక్తి భవన్‌లో ఉపాధ్యాయులకు పల్స్ పోలియో కార్యక్రమంపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మండల అధికారులు మాట్లాడుతూ మార్చి 3, 4, 5వ తేదీల్లో జరిగే పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ పల్స్ పోలియోపై ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ డి.ఈశ్వరమ్మ, ఎంఇఒలు షేక్ మస్తాన్ వలీ, తోట శ్రీనివాసులు, వైద్య సిబ్బంది, వెంకటసుబ్బయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్ : ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ బస్టాండ్ అర్బన్ హెల్త్‌సెంటర్‌లో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం మహిమలూరు డాక్టర్ పి.అనూష కుమారి ఆధ్వర్యంలో శనివారం సిబ్బందికి పల్స్‌పోలియో కార్యక్రమంపై శిక్షణ నిర్వహించారు. డాక్టర్ అనూష మాట్లాడుతూ మార్చి 3వ తేదీన జరిగే జాతీయ పల్స్‌పోలియో కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సూపర్‌వైజర్లు, ఎంఎల్‌హెచ్‌పిలు, హెల్త్ అసిస్టెంట్లు, ఎఎన్ఎంలు, ఆశాలకు 0-5 సంవత్సరం పిల్లలకు పోలియో చుక్కలు వేయాల్సిందిగా అందుకు సంబంధించి గ్రామాలలో అవగాహన కలుగజేయాల్సిందిగా తెలియజేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో నిర్వహణపై డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి శనివారం మండలంలోని వైద్య సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. 0-5 సంవత్సరాల చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయడంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3వ తేదీ నుండి మూడు రోజులు పాటు పల్స్ పోలియో కార్యక్రమం జరుగుతుందన్నారు. మండలంలో 2960 మంది 0-5 సంవత్సరాల చిన్నారులను గుర్తించామని తెలిపారు. 42బూత్‌లలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.



ఆర్థికసాయం అందజేస్తున్న కంచి పరమేశ్వర్‌రెడ్డి

రూ.50వేలు విరాళం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

నిత్యాన్నదాత శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచి పరమేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలో ఇటీవల కాలంలో మృతి చెందిన ఐదుగురి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.10వేలు వంతున మొత్తం రూ.50 వేలు దాతృత్వం చేశారు. రెండవ వార్డు పరిధిలోని వెంకట్రావుపల్లి గ్రామంలోని ముస్లీం వీధిలో ఇటీవల మృతి చెందిన ఖాదరమ్మ కుటుంబ సభ్యులను నిత్య అన్నదాత కంచి పరమేశ్వర రెడ్డి పరామర్శించారు. ఆ కుటుంబానికి రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. 22 వార్డు పరిధిలోని జ్యోతి నగర్‌లో వెంకటరత్నం మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించిన పరమేశ్వర్‌రెడ్డి రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. 6వ వార్డ్ పరిధిలోని జెఆర్‌పేటలో ఇటీవల మృతి చెందిన ఖాజాపీర్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆ కుటుంబానికి రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. 15వ వార్డు పరిధిలోని అల్తాఫ్ ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని నిత్య అన్నదాత కంచిపరమేశ్వరరెడ్డి పరామర్శించారు. ఆ కుటుంబానికి రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. 16వ వార్డు పరిధిలో ఇటీవల మృతి చెందిన మునీర్ భాషా ఇటీవల మృతి చెంది ఉండడంతో ఆ కుటుంబాన్ని కంచి పరమేశ్వర్ రెడ్డి పరామర్శించి, రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. వార్డు కౌన్సిలర్ శివకోటరెడ్డి, మహబూబ్ బాషా, వార్డు ఇన్‌ఛార్జి రహీం, ఉపాధ్యాయుడు మురళి, నిత్యాన్నదాత కంచి పరమేశ్వర్ రెడ్డి చేస్తున్న సేవగుణాన్ని కొనియాడారు. కార్యక్రమంలో మెప్మా టిఎల్ఎఫ్ ఉపాధ్యక్షురాలు ప్రమీల, మెప్మా ఆర్‌పిలు సుజాత, శిరీష, ఆఫ్రీన్, ట్రస్ట్ సభ్యులు రాంపల్లి ప్రసాద్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలోని వివిధ వార్డుల్లోని వైసిపి నాయకులు శనివారం భారీగా టిడిపిలో చేరారు. కావలి పట్టణంలోని 29వ వార్డుకు చెందిన జేజి నాయుడు, వి.ఎన్.రెడ్డి డ్రైవింగ్ స్కూల్ అధినేత వి.ఎన్.రెడ్డి, బెల్లంకొండ రవి, షేక్ జిలాని, అలహరి పవన్ కుమార్, 25వ వార్డు వింతా వెంకటేశ్వర్లు రెడ్డి, ఆంధ్ర శ్రీనివాసులు రెడ్డి, 23వ వార్డుకు చెందిన జవంగుల మల్లిఖార్జున రావు, షేక్ రమీజ్, తదితరులు భారీ సంఖ్యలో వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి కావలి టిడిపి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అందరికీ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని తెలియజేశారు.

టిడిపిలో చేరిన రాయపాటి దిలీప్‌కుమార్



ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణ 20వ వార్డు వైసిపి నాయకుడు దిలీప్‌కుమార్ రాయపాటి శనివారం వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆయనతోపాటు బోగోలు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రవికుమార్, కావలి పట్టణంలోని 20వ వార్డు నాయకులు ఆవులమంద శ్రీనివాసులు, పి.నవీన్ కుమార్, షేక్ షమీమ్ బాషా, మరో 12మంది వైసిపి నేతలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి కావలి టిడిపి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు.



మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

బైక్ బోల్తా వ్యక్తి మృతి

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని నందవరం సమీపంలో నల్లగొండ్లకుకు వెళ్లే రహదారిపై మోటార్ బైక్ అదుపు తప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లిన ఘటనలో బైక్ నడుపుతున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన శనివారం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహన్ని పరిశీలించి ప్రమాదానికి గల కారణాలను చుట్టు పక్కల వారిని అడిగి తెలుసుకున్నారు. మృతుడు వింజమూరు మండలం గుండెమడకల గ్రామానికి చెందిన మాల్యాద్రిగా ఎస్ఐ విశ్వనాథ్‌రెడ్డి గుర్తించారు.

జిల్లాలో రాజకీయ ప్రకంపనలు

ప్రజాశక్తి-నెల్లూరు

అసెంబ్లీ ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో నాయకులు పార్టీలు మారుతూ రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్నారు. ఉమ్మడి జిల్లా వైసిపికి పెద్ద దిక్కుగా ఉన్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అందరూ ఊహించిన విధంగా రాజ్యసభకు, జిల్లా అధ్యక్ష పదవికీ రాజీనామ చేయడంతో ఒక్క సారిగా ఉమ్మడి జిల్లాలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులు తీసుకున్న నిర్ణయానికి డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, వైసిపి పార్టీకి చెందిన మరికొంత మంది కార్పొరేటర్లు, పలు కుల సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతుల వెంటే తాము పయనిస్తామంటూ ప్రకటించారు. నగరంలో భారీస్థాయిలో టిడిపి అధినాయకులు సభను ఏర్పాటు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు టిడిపిలోకి ఆహ్వానించాలని ఆ దిశగా అడుగులు వేస్తున్నాయి. ఇదిలా ఉంటే తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీలకు చెందిన ఇరువురు నాయకులు చర్చలు నిర్వహించుకొని అసెంబ్లీ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థుల పేర్లతో జాబితాను పత్రికలకు విడుదల చేశాయి. ఈ జాబితాలో ఆరు నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించగా అందరూ టిడిపికి చెందిన వారే. నగర, రూరల్ నియోజకవర్గాలలో టిడిపి తరపును పోటీలో నిలిచే అభ్యర్థులు అందరూ ఊహించిన వారే. ఈ రెండు నియోజకవర్గాల్లో ఇద్దరు అభ్యర్థులకు చెందిన కుటుంబ సభ్యులు, పార్టీ కేడర్ ఇప్పటికే ప్రచారం చేస్తూ తమ గెలుపునకు బాటలు వేసుకుంటున్నారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు వైసిపికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన క్షణం నుంచి విపిఆర్ దంపతులను టిడిపిలోకి ఆహ్వానించే పనిలో ఆ పార్టీ నేతలు నిమగ్నమయ్యారు. వీరికి పోటీగా బిజెపి నాయకులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఇంటికి వెళ్లి తమ పార్టీలోకి రావాలిన ఆహ్వానం పలికారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం ఇప్పటి వరకు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి నిలిపే అభ్యర్థుల జాబితాను ప్రకటించక పోవడం, ఇతర పార్టీతో పొత్తులు కుదుర్చుకున్న అనంతరం జాబితాను ప్రకటిస్తామని ప్రకటించడంతో కొంత అయోమయం నెలకొన్నది. ఏడాది పాటు అన్నదాతలు రైతాంగ నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పోరాటం చేయడంతో దిగివచ్చిన కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధరను అమలు చేసేందుకు అవసరమై న చట్టాన్ని అమలు చేస్తామని, రైతాంగ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినది అందరికీ తెలిసిందే. అయితే రైతులకు కేంద్ర ప్రభుత్వం హామీనిచ్చి వాటిని అమలు చేయడాన్ని విస్మరించడంతో అనివార్యమైన పరిస్థితుల్లో తిరిగి ఆందోళన బాటపట్టాయి. ఈ ఆందోళనను భగ్నం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం హర్యానా పోలీసుల సహకారంతో భౌతిక దాడులకు పాల్పడింది. రైతులపై టీయర్ గ్యాస్, వాటర్‌గన్, రైతులు ముందుకు వెళ్లకుండా నిలువరించేందుకు ఇనుప మెకులు కొట్టడం, రబ్బర్ బులెట్లు ప్రయోగం వంటి చర్యలకు పాల్ప డింది. దానివల్ల శుభకరణ్ అనే యువరైతు మరణించాడు. అంతే కాకుండా దాదాపుగా 25మంది రైతులు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ఘటనను వ్యతిరేకిస్తూ వామపక్ష పార్టీలు, వ్యవసాయరంగం, కౌలు రైతులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమాలకు కార్మిక యూనియన్లు సైతం సంఘీభావం తెలిపాయి. నగరంలో నిర్వహించిన బాలోత్సవ కార్యక్రమంలో సుమారు 30 ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులు హాజరయ్యారు. రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ బాలోత్సవ కార్యక్రమంలో జూనియర్, సీనియర్స్ విభాగాలల్లో పోటీలు నిర్వహించారు.

వీక్షణం



విజయసాయిరెడ్డిని కలిసిన 'తలమంచి'

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు
వైసిపి ఉత్తరాంధ్ర కో-ఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు వేణుంబాక విజయసాయి రెడ్డిని మండలంలోని కోవెరపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్ తలమంచి సు రేంద్రబాబు కలిశారు. విజయసాయి రెడ్డి శని వారం నెల్లూరులో జరిగిన జిల్లా వైసిపి ఆత్మీయ సమావేశానికి హాజరయ్యారు. విజయసాయి రెడ్డికి శాలువా కప్పి ఘనంగా సన్మా నించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.

'పేద ప్రజలంటే అలుసా'



టిడ్కో ఇళ్లను పరిశీలిస్తున్న విజయభాస్కర్‌రెడ్డి

ప్రజాశక్తి నెల్లూరు సిటీ
వైసిపి ప్రభుత్వానికి పేద ప్రజల ంటే అంత అలుసా అని గడిచిన ఐదేళ్ల పూర్తయిన టిడ్కో గృహాలను లబ్ధిదారులకు జగన్ ప్రభుత్వం ఇవ్వకుండా తీవ్ర జాప్యం చేస్తుందని తెలుగు యువత నేతలు, నారాయణ విద్యాసంస్థల జిఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డిలు తెలిపారు. టిడ్కో ఇల్లు లబ్ధిదారులకు ఇవ్వకపోవడంతో వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ఆధ్వం ్యంలో....తెలుగుయువత నాయకులు, కార్యకర్తలు నెల్లూరు నగరంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి భగత్‌సింగ్ కాలనీలోని టిడ్కో గృహాల వద్దకు శనివారం ముట్టడించారు. రాష్ట్ర ప్రభుత్వానికి పెద్ద ఎత్తున నినాదాలు హోరెత్తించారు. అనంతరం వారు టిడ్కో గృహాలను, పార్కులను పరిశీలించారు. పేదలు నివసిస్తున్న ఇళ్లను చూసి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతటి దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నా...ఈ ప్రభుత్వానికి కనీసం చలనం లేదా అని ధ్వజమెత్తారు. అసలు సిటీ ఎమ్మెల్యే ఉన్నాడా...లేడా అని మండిపడ్డారు. 2014 నుంచి 2019లోనే.. .మాజీ మంత్రి నారా యణ... భారీ వ్యయంతో షేర్ టెక్నా లజీతో నిరుపేదల కోసం టిడ్కో గృహా లను తీసుకొచ్చారన్నారు. వాటిని లబ్ధిదా రులకి ఇవ్వకుండా...మోసం చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కుతుం దన్నారు. నారాయణ అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత మాజీ మంత్రి, నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్‌కు లేదని విమర్శించారు. టీడీపీ ప్రభుత్వంలో నిర్మించిన టిడ్కో గృహాలను...గడిచిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం లబ్ధిదారులకి ఎందుకు ఇవ్వలేదని వారు సూటిగా ప్రశ్నించారు. నెల్లూరు సిటీని అభివద్ధి చేసింది నేనని అనిల్ చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. టీడీపీ ప్రభుత్వంలో నగరాన్ని నారాయణ 90 శాతం అభివద్ధి చేస్తే...ఆ మిగతా పది శాతం పూర్తి చేయకుండా వదిలేసిన మీరు మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. ఎన్నికలు వస్తున్నాయని...మంత్రులు, ఎమ్మెల్యేలు చుట్టపు చూపుగా వచ్చి... ఇద్దరు ముగ్గురి మాత్రమే తాళాలు ఇచ్చి వెళ్లిపోవడం దారుణ మన్నారు. వెంకటేశ్వరపురం, అల్లీపురం టిడ్కో గృహాల వద్ద లబ్ధిదారులు అనేక సమస్య లతో తీవ్ర ఇబ్బందులు పడు తున్నా... ఎమ్మెల్యే, అధికారులు పట్టించుకోక ్పోవడం సరికాదన్నారు. వెంటనే లబ్ధిదారులకి టిడ్కో గృహాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తెలుగుయువత ఆధ్వర్యంలో పెద్ద ఎత్తన ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి నారాయణ

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ: జిల్లాలో టిడిపిదే హవా అని 10కి 10 సీట్లు గెలవడం ఖాయమని మాజీ మంత్రి, నగర నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. బాబుష్యూరిటీ- భవిష్యత్ గ్యారెంటీ పర్యటనలో భాగంగా... నెల్లూరు నగరం 51వ డివిజన్‌లోని బోసు బొమ్మ.. నక్కలోళ్ల సెంటర్ తదితర ప్రాంతాల్లో ఆయన పర్యటించారు.ఓ వద్ధురాలి జీవన స్థితిని చూసిన ఆయన భావోద్వేగానికి గురయ్యారు. ఆ వద్ధురాలికి ఆయన కొండంత భరోసా ఇచ్చారు.అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..ఈ డివిజన్ చాలా స్లమ్ ఏరియా అని.. గత 50 ఏళ్లుగా ఇక్కడే వీరు జీవనం సాగిస్తున్నారన్నారు. నేను పుట్టి పెరిగిందని నెల్లూరే అయినా... ఈ డివిజన్‌లో ఎప్పుడూ పర్యటించలేదన్నారు. ఎవరితో మాట్లాడినా...వారి బాధలు, కష్టాలు చెప్పుకుంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఖచ్చితంగా వీరి జీవన స్థితి మార్చాలని...అది ప్రభుత్వం బాధ్యత అని చెప్పారు. .కార్యక్రమంలో 51వ డివిజన్ క్లస్టర్ ఇన్‌ఛార్జి మీదురు ప్రశాంత్, డివిజన్ అధ్యక్షుడు కమతం ప్రేమ్ ప్రశాంత్, బాలకృష్ణ, ఆరవ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

పరీక్షల సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-పొదలకూరు : పట్టణంలోని విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో సరస్వతి దేవీ పూజ కార్యాక్రమాన్ని శనివారం విద్యార్థులు, అధ్యాపకులు నిర్వహించారు. స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి మండపంలో కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, కరస్పాండెంట్ మూలంరెడ్డి, సుధాకర్, ప్రిన్సిపల్ అన్నం.సుబ్బారావు, జిఎన్.రెడ్డి పర్యవేక్షణలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇంటర్ పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో కళాశాలలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల విద్యార్థులు సరస్వతి దేవిని ప్రత్యేకంగా అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం విద్యార్థులకు కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం హాల్‌టిక్కెట్లను, పరీక్ష అట్టలను, సామగ్రిని అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి.నారాయణ రెడ్డి, అకడమిక్ ఇన్‌ఛార్జి కృష్ణ, ఎ చంద్రశేఖర్ యాదవ్ పాల్గొన్నారు.



సైన్స్ లాంచర్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

విద్యార్థులు మంచి శాస్త్ర వేత్తలు కావాలి

ప్రజాశక్తి-కొడవలూరు
విద్యార్థులు భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలు కావాలని పాఠశాల డైరెక్టర్ ఆర్ వేణు తెలిపారు. మండలంలోని బుచ్చి క్రాస్ రోడ్‌లోని ఓవెల్-18(సీబీఎస్ఈ) పాఠశాలలో శనివారం మెగా సైన్స్ లాంఛర్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 2 నుంచి 9 తరగతుల విద్యార్థులు నైపుణ్యతో రూపొందించి 150 ప్రాజెక్ట్ లను ప్రదర్శించారు. పాఠశాల డైరెక్టర్ ఆర్ వేణు, సిఇఒ ప్రమీల ముఖ్య అతిథులుగా వచ్చి ప్రదర్శనను వీక్షించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఇలాంటి విజ్ఞాన ప్రదర్శనల వల్ల విద్యార్థులలో సజనాత్మకత నైపుణ్యం వెలుగులోకి వస్తుం దన్నారు. భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలు కావాలని అభిలా షించారు. ఈడివి బాలు, జిఎం. మహదేవ, డిజిఎం శ్రీనివాసులు, బాలసుబ్రమణ్యం, ప్రిన్సిపల్ వంశీకృష్ణ, బీవీ కృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన



ప్రజాశక్తి-నెల్లూరు సిటీ
విద్యార్థులకు బట్టీ చదువులను దూరం చేసి.. గుణాత్మక విద్యను అందించి ప్రదర్శనల ద్వారా సజనాత్మకతను వెలికి తీయాలని బాలాజీ నగర్ సిఐ వీరా నాయక్ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని 11వ డివిజన్ సరస్వతీ నగర్ లోని ఓవెల్ మోడ్రన్ పాఠశాలలో అంతర్జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శనివారం విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనను ఘనంగా నిర్వహి ంచారు.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు తయారు చేసిన నమూనాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల మేధస్సు సజనాత్మకతకు ప్రదర్శనల ద్వారా దోహదపడు తాయన్నారు. విద్యార్థులు ఎవరిపై ఆధారపడకుండా ఎవరి పని వారే చేసుకునే విధంగా నేర్చుకోవా లన్నారు. బాగా చదివి భవిష్యత్తులో మీరు చదువు కున్న పాఠశాలకే ముఖ్యఅతిథిగా రావా లన్నారు. ఓవెల్ పాఠశాలల చైర్మన్ ఆర్. వేణు, సిఇఒ ఆర్. ప్రమీలలు మాట్లాడు తూ విద్యార్థుల్లో ఉన్న వినూత్న ఆలోచనలను వెలికి తీయడానికి ఇది ఒక మంచి వేదిక అవుతుందన్నారు. విద్యా ర్థులు ఫిజియోథెరపీ, హనీ బీ కల్చర్, ఇంటిగ్రేటెడ్ ఆక్వాకల్చర్, మెకానికల్ హ్యాండ్, హైడ్రాలిక్ క్రేన్, టేబుల్ ఎడ్జ అవాయిడెన్స రోవర్ వంటి వైజ్ఞానిక నమూనాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ యు.రమణయ్య నాయుడు, ప్రైమరీ ఇన్‌ఛార్జ్ ఎం.రమాదేవి, హై స్కూల్ ఇన్‌ఛార్జ్ ప్రసాద్ రెడ్డి, ఏ.జీ.ఎం. సునీల్ పి.ఇ.టి. వెంకటేష్, ఉపాధ్యాయ బందం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

వైసిపి పాలనలో మైనార్టీలకు అన్యాయం

ప్రజాశక్తి-పొదలకూరు
:మైనార్టీలకు వైసిపి ప్రభుత్వం అన్యాయం చేసిందని టిడిపి నాయకులు పేర్కొన్నారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మైనారిటీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. తొలుత ఎన్‌టిఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం టిడిపి మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి, షేక్. అమిర్ బాషా, తిరుపతి పార్లమెంట్ టీడీపీ మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు షేక్. జమీర్ బాషా, పొదలకూరు మండల టిడిపి మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్. ఖాదర్ బాషా మాట్లాడారు. గతంలో నారా చంద్రబాబు నాయుడు మైనారిటీలకు దుల్హన్ పథకం, ద్వారా 50,000 వేలు, మైనారిటీ కార్పొరేషన్ ద్వారా లక్ష రూపాయలు సబ్సిడీ లోన్లు, మైనార్టీ మహిళకు స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా కుట్టు మిషన్లు ఉచితంగా అందజేశారని గుర్తు చేశారు. అనంతరం షేక్ అమిర్ బాషాను మైనార్టీ నాయకులు శాలువాతో సన్మానించారు. టిడిపి పట్టణ అధ్యక్షుడు బొద్దులూరు. మల్లికార్జున్ నాయుడు, మనుబోలు మండల టీడీపీ నాయకుడు కోదండ రామిరెడ్డి పాల్గొన్నారు.

పల్స్ పోలియో విజయవంతానికి కృషి

ప్రజాశక్తి-కొడవలూరు
వచ్చే నెల మూడో తేదీన జరిగే పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతానికి వైద్య ఆరోగ్యశాఖ ఐసిడిఎస్ సిబ్బంది సమైక్యంగా కృషి చేయాలని కొడవలూరు పిహెచ్‌సి వైద్య అధికారులు ఎం.రామకృష్ణ, జి బాల చంద్రబాబులు కోరారు. స్థానిక పిహెచ్‌సి ప్రాంగణంలో పల్స్ పోలియో నిర్వహణపై వైద్య సిబ్బంది ఐసిడిఎస్ సిబ్బందితో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైరిస్క్ ఏరియాలను ఇప్పటికే గుర్తించామన్నారు.వీటిపై సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించి వంద శాతం పూర్తి చేయాలన్నారు. సిహెచ్‌సి పరిధిలో 2004 మందికి పోలియో



మాట్లాడుతున్న అధికారులు

చుక్కలు వేయడం లక్ష్యంగా కేటాయిస్తామన్నారు.ఇందుకోసం మూడు రూట్‌లలో 32 బూత్‌లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఒక మొబైల్ బూత్ కూడా ఏర్పాటు చేసినందున వీరి హైరిస్క్ ప్రాంతాలైన ఇటుక బట్టీలు, తాత్కాలిక గుడారాలు, రైల్వే స్టేషన్ల వద్ద ఉన్న వారిపై దృష్టి పెట్టాలని సూచించారు. వైద్య ఐసిడిఎస్ సిబ్బంది పరస్పర సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సిహెచ్ ఓటి సోమశేఖర్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు టి. నాగభూషణమ్మ, ఎస్ నిర్మల, హెచ్ ఎస్ మోహన్ రావు, హెచ్ఎ షఫీ పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-అల్లూరు
సుకుమార్ రెడ్డి పై సస్పెన్షన్ ఎత్తివేసిన నేపథ్యంలో అల్లూరి నుంచి కొండవీటరకుంటకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అల్లూరులో కావలి మాజీ ఎఎంసి చైర్మన్ మన్నెమాల సుకుమార్ రెడ్డి అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. దాదాపు 14 నెలల అనంతరం సుకుమార్ రెడ్డి పై సస్పెన్షన్ ఎత్తివేయడంతో అభిమానులు సందడి చేశారు. మొదటగా అల్లూరు పోలేరమ్మ ఆలయం వద్ద నుంచి ర్యాలీగా బయలుదేరి అనంతరం వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అక్కడినుంచి కొండ బిట్రగుంట లోని వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు భారీగా బైక్ ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో సుకుమార్ రెడ్డి అనుచరులు సురేష్ రెడ్డి, సాధక రెడ్డి, కరిముల్లా, షేక్ ఖాదర్, పాడేటి డేవిడ్, సుకుమార్ రెడ్డి, అభిమానులు పాల్గొన్నారు.